

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు : 10



## ఫామ్ అయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలపడానికి కృషి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల..

ఆయిల్ పామ్ సాగులో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా.. మరో 12 లక్షల ఎకరాలు ఈ పంట సాగుకు అనువుగా ఉందని తెలిపారు. వచ్చే నాలుగేళ్లపాటు.ప్రతి ఏడాది కొత్తగా 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తూ.. వచ్చే మూడేళ్లలో 10 లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచుతామన్నారు.



మిగతా 2లో









## పరమాత్ముని సేవలో తరిద్దాం

మిగతా 2లో



మిగతా 2లో

## కలెక్టరు విచారణకు ఆదేశించినా చర్యలు శూన్యం!

- సెంటర్ నిర్వాహకుడిని తొలగించాలని కొందరు రైతులు..అతడినే కొనసాగించాలని మరికొందరు..
- గ్రామంలో విచిత్ర పరిస్థితి.. అధికారుల అయోమయం
- మూడు గంటల చర్చల అనంతరం ఈ ఒక్క సీజనుకు పాత వ్యక్తి కొనసాగింపు..
- వచ్చే సీజన్ నుంచి సెంటర్ నిర్వాహణ బాధ్యతలు కొత్త వ్యక్తికి అప్పగిస్తామని డిపిఎం రమేష్ హామీ..
- ఆరోపణలు వచ్చినా నిర్వాహకుడిని మార్చకపోవడం పట్ల బాధిత రైతుల మండి పాటు

# ఫామ్ అయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ

## అగ్రస్థానంలో నిలపడానికి కృషి.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల..

కల్లూర్. 12. నవంబర్ ప్రజా జ్యోతి.

ఆయిల్ పామ్ సాగులో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా.. మరో 12 లక్షల ఎకరాలు ఈ పంట సాగుకు అనువుగా ఉందని తెలిపారు. వచ్చే నాలుగేళ్లపాటు.ప్రతి ఏడాది కొత్తగా 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తూ.. వచ్చే మూడేళ్లలో 10 లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచుతామన్నారు.

**త్వరలో ఈ జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ప్రారంభం**

తెలంగాణలో ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచేలా త్వరలో పలు ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ప్రారంభం కానున్నాయి. సిద్దిపేటలోని నర్మెట్టలో ఆయిల్ ఫెడ్, పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ ఫ్యాక్టరీ, ఖమ్మంలో గోద్రెజ్ అగ్రోవెట్ ఫ్యాక్టరీ, వనపర్తిలో ప్రీ యూనిక్ ఫ్యాక్టరీ, ఖమ్మంలోని కల్లూరు గూడెంలో ఆయిల్ఫైడ్ ఫ్యాక్టరీ, గద్వాల్లోని బీచుపల్లిలో ఆయిల్ ఫెడ్, ములుగులో కె.ఎన్. బయోసైన్సెస్ ఫ్యాక్టరీలు ఆగస్టు 2026 నాటికి ప్రారంభంకానున్నాయి.

**ఆయిల్ పామ్ లో బోరాన్ లోపం - నివారణ.**

ఆయిల్ పామ్ తోటల్లో బోరాన్ లోపం వల్ల ఆకులు చాలా ముడతలు పడతాయి. దీనివల్ల కిరణజన్య సంయోగక్రియ సరిగా జరగదు. మొక్కల్లో బోరాన్ లోపం ఎక్కువగా ఉంటే ఒక మొక్కకి ఏడాదిలో 2 దఫాలుగా 100 నుంచి 250 గ్రాముల (ఒక దఫాకి 125 గ్రా.) బోరాక్స్ వేయాలి. మొక్క దగ్గర 3 మీటర్ల దూరంలో గాడి చేసి దానిలో ఈ బోరాక్స్ వేసి మట్టితో కప్పాలి. వెంటనే డ్రిప్తో నీటిని పెట్టాలి. జూన్, జులైలో ఒకసారి.. జనవరి, ఫిబ్రవరిలో ఒకసారి వేయాలి. . సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు సిద్దిపేట సంగారెడ్డి మెదక్ నారాయణఖేడ్ జహీరాబాద్. తదితర నియోజకవర్గాల్లోని పలు మండల కేంద్రాలలో గ్రామాలలో ఆయిల్ ఫామ్ తోటలను పెంచడం జరుగుతుంది అలాగే స్థానిక వ్యవసాయ అధికారుల యొక్క సూచనలు సలహాలు సకాలంలో అందిపుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల ద్వారా చాలామంది రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం చేయూత రైతులకు వెన్నుముక లాంటిదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అందరి మన్నలు పొందిన భూమేశ్వర్ యొక్క 15 ఎకరాల విస్తరణలో ఉన్న తన పంట పొలాలకు తెలంగాణలోని రుద్రూర్. తదితర వ్యవసాయ కేంద్రాల విద్యార్థులు వచ్చి సలహాలు సూచనలు తీసుకుంటున్నారని తెలిపారు

**సేంద్రియ సేద్యంతో రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు**

2013లో ఉమ్మడి ఏపీగా ఉన్నప్పుడు సేంద్రియ ఎరువులతో మినుము పంట సాగు చేసి ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి సాధించారు భూమేశ్వర్. దీంతో నాటి ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డుతో సత్కరించింది.

# పరమాత్ముని సేవలో తరిద్దాం

**శాశ్వతంగా ఉండే భగవంతుని మీద మనసు పెడితే అది శాశ్వత ఆనందం.....**

**ధర్మ పద్ధతిలో ఉన్న భారతదేశంలో మనం ఉన్నాం.**

**పరమాత్ముడు 10 అవతారాలు భారతదేశంలోనే అవతరించాడు...**

**365 లీటర్ల పాలతో శివునికి అభిషేకం.....**

**శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి**

కొల్చారం.... నవంబర్ 12:( ప్రజాజ్యోతి) శాశ్వతంగా ఉండే భగవంతుని మీద మనసు పెడితే అది శాశ్వత ఆనందం అవుతుందని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ అన్నారు. బుధవారం నాడు మాధవానంద స్వామి పర్యవేక్షణలో మండల కేంద్రమైన కొల్చారం హనుమాన్ దేవాలయంలో 365 లీటర్ల పాలతో శివునికి అభిషేకం ఆంజనేయస్వామికి సింధూర లేపనం, తమలపాకుల అర్చన, వడల దండ, హనుమాన్ చాలీసా పారాయణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవోపేతంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి భక్తులకు వారి సందేశాన్ని ఇచ్చారు. శ్రీ దత్త జయ దత్త జయ జయ దత్త నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. 2007లో ఈ ఆలయాన్ని నిర్మించారు ఆలయ నిర్మాణంతో గ్రామంలో అడుగుపెట్టిన మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఇప్పటివరకు నాలుగు దేవాలయాల నిర్మాణం జరిగాయి 18 సంవత్సరాల తర్వాత హనుమాన్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని స్వామి వారు వెల్లడించారు. ఆనందం తాత్కాలికం కాకూడదు తాత్కాలిక ఆనందం సంతోషం అంటారు అని అన్నారు. పరమాత్ముని అనుగ్రహంఅనుకున్నట్లు ఉంది అభిషేకము, అర్చన, చక్కటి సంప్రదాయ పద్ధతిలో కూర్చొని భోజనాలు ఆనందమయమైన వాతావరణంలో మన కార్యక్రమాన్ని చేసుకుంటున్నాం దేని మీద మనసు పెడితే అది మనకు నిజమైన ఆనందం అవుతుంది ఎప్పుడు గానీ పర్మినెంట్ కాదు ఏదైతే ఎప్పటికీ మంచిగా ఉంటుందో అదేపరిమెంట్ అటువంటి శాశ్వతమైన వస్తువ పరమాత్మ మన దగ్గరకు వచ్చి ఆయన భగవంతుడు ఆనంద స్వరూపమైన ఆనందాన్ని మన దగ్గర ఉంచి ఆనందం పేరే మనం చేస్తున్నటువంటి పనులకు ఆధార భూతమైన మనసు ఆ మనసు కేంద్రీకరిస్తే దేని మీద కేంద్రీకరిస్తే అంటే దేని మీద మనసు పెడితే అది మనకు ఆనందంగా ఏర్పడుతుంది . ధర్మ పద్ధతిలో ఉన్న భారతదేశంలో మనం ఉన్నాం ప్రపంచంలో ఎక్కడ లేని ద్వాదశ జ్యోతిర్లింగాలు భారతదేశంలోనే ఉన్నాయి. పరమాత్ముడు 10 అవతారాలు భారతదేశంలోని అవతరించాడు అని అన్నారు. మనకు స్వార్థంతో మనది మందిది అనేది వచ్చినప్పుడు అది ఆనందాన్ని దూరం చేస్తుందని అన్నారు. మనకు స్వార్థం అహంకారం ఈర్ష అసూయ ఉండకూడదని అది ఉన్నవాడు ఎప్పటికీ బాగుపడలేరని అన్నారు.

**ప్రేమ తత్వం ఉండాలి**

కోపాలు వచ్చిన వాళ్ళకి తాపాలు ఉన్నవాళ్ళకు ఏ లోపాలు లేకుండాభగవంతుని నారాయణస్వామి నారాయణస్వామి వారి కార్యక్రమాన్ని నిర్వహించిన మీకందరికీ భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ, వేద పండితులు దిగంబర శర్మ, నాగరాజు శర్మ, సృజన్ శర్మ, కార్యక్రమ నిర్వాహకులు గ్రామ పెద్దలు మహిళా భక్తులు స్వామివారి శిష్య బృందంతదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు జె. సంగమేశ్వర్, టీ ఆంజనేయులు, ప్రభాకర్,నాగురి మనోహర్, మాజీ సర్పంచ్ లు రాజగౌడ్, కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, చిన్న రాములు,నాగేందర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, నాగభూషణం, శ్రీధర్,రాజిరెడ్డి,రితిన్, అంజనీపుత్ర, తెనుగు శేఖర్, పాంఢ్ర వెంకటేష్, సుదర్శన్, సిద్దిరాములు,దుర్గా ప్రసాద్ గౌడ్,మ్యాదరి సత్యనారాయణ, యాదగిరి, ఆశన్న గారి అంజం, ఆర్కేల నాగరాజు,వై ఎస్, రాజేందర్ గౌడ్, భాస్కర్, సాయికుమార్,తేజ, సంతోష్,జే రాజు, వెంకటరమణ, దశరథ, ముత్యం ప్రవీణ్, శ్రీశైలం,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరు విచారణకు ఆదేశించినా చర్యలు శూన్యం!

- సెంటర్ నిర్వాహకుడిని తొలగించాలని కొందరు రైతులు..అతడినే కొనసాగించాలని మరికొందరు..
- గ్రామంలో విచిత్ర పరిస్థితి.. అధికారుల అయోమయం
- మూడు గంటల చర్చల అనంతరం ఈ ఒక్క సీజనుకు పాత వ్యక్తి కొనసాగింపు..
- వచ్చే సీజన్ నుంచి సెంటర్ నిర్వాహణ బాధ్యతలు కొత్త వ్యక్తికి అప్పగిస్తామని డిపిఎం రమేష్ హామీ..
- ఆరోపణలు వచ్చినా నిర్వాహకుడిని మార్చకపోవడం పట్ల బాధిత రైతుల మండి పాటు

**అందోలు, నవంబర్12, (ప్రజాజ్యోతి):** సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలంటూ బాధిత రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే..అతనికే వద్దు అమ్ముతామని మరి కొంతమంది రైతులపట్టుబట్టడం గ్రామంలో గందరగోళానికి దారితీసింది. అందోలు మండలం, కన్సాన్ పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ నిర్వాహకుల వ్యవహారంతో విసుగెత్తిన రైతులు జిల్లా ప్రజావాణిలో ఇటీవల దరఖాస్తు చేయగా జిల్లా కలెక్టర్ అధికారులను విచారణకు ఆదేశించారు. కాగా నిజా నిజాలు పరిశీలించి సమస్య పరిష్కరించడానికి మంగళవారం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చిన మండల అధికారులకు రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రంతో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. సమస్య తీవ్రతను గమనించిన మండలాధికారులు విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం డిపిఎం రమేష్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం కదలి వచ్చి, గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మెజారిటీ రైతులు అధిక తరుగుతో దోపిడీ చేస్తున్న ఆంజనేయులును కొనసాగించ వద్దని కోరగా.. కొంతమంది రైతులు పాత వ్యక్తే ఉండాలని పట్టు బట్టారు. దాదాపు నాలుగు గంటల చర్చల అనంతరం ఈ ఒక్క సీజన్ కు పాత వ్యక్తిని కొనసాగిస్తామని, తరుగు విషయంలో రైతులు నష్టపోకుండా చూస్తామని, కొనుగోలు సెంటర్ విషయంలో ఏవైనా సమస్యలు వస్తే తనను సంప్రదించాలని, వచ్చే సీజన్ నుండి కొత్త వ్యక్తిని కొనుగోలు సెంటర్ నిర్వాహకులు గా నియమిస్తామని డిపిఎం రమేష్ రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం దేవేందర్, సీసీ సతీష్, గ్రామ సమాఖ్య సభ్యులు, గ్రామ వివో లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అధికారుల తీరు ఉందని గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## ఎట్టకేలకు జాతీయ రహదారి వెంట పిచ్చి మొక్కల తొలగింపు

### నెలల తరబడి వాహనదారుల నిరీక్షణకు తెర



**అందోలు, నవంబర్12 (ప్రజాజ్యోతి)** అందోలు మండలం అన్నాసాగర్ నుండి దానంపల్లి వరకు జాతీయ రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలగించేందుకు ఎట్టకేలకు అందోల్ అధికార యంత్రాంగం నడుం బిగించింది. నెలల తరబడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు జిల్లా ప్రజావాణిలో స్థానిక యువకుడు రాంసాన్ పల్లి శివచందర్ ఫిర్యాదు చేయడంతో జెసిబి తో రంగంలోకి దిగారు. జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే తప్ప ఆందోల్ సమస్యలు పరిష్కారం కావా? అంటూ అధికారుల తీరు పట్ల స్థానిక ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు ఇబ్బంది పడుతున్నా.. ఈ సమస్యపై పత్రికల్లో పలుమార్లు కథనాలు వచ్చినా.. సమస్య పరిష్కరించండి అంటూ పరిసర గ్రామాల ప్రజలు మండల ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినా.. నెలల తరబడి ప్రజా సమస్యను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆందోలులో ఏ సమస్య ఉన్నా జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేయాల్సిందేనా అని వాపోతున్నారు. జెసిబి సహాయంతో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమంలో అందోలు ఆర్డీవో పాండు, మండల ఎంఆర్వో మధుకర్, ఆర్ అండ్ బి డిఈ రవిందర్, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

## కడ్పల్ చెరువులో చేప పిల్లల విడుదల



సిర్గాపూర్ నవంబర్ 12(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్/ఖాజాపూర్ గ్రామ చెరువులల్లో బుధవారం నాడు 100% ప్రభుత్వ రాయితీపై చేప పిల్లలను విడుదల చేశారు. ప్రభుత్వం తరపున జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎల్.హన్మంతు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాకులు బ్యాతయ్యా, ఒంటరి నారాయణ్ రెడ్డి, చిన్నపట్ల రామ్ రెడ్డి, కొండే సాయిలు, బుగ్గాల రాములు, నాట్కరి రవి, శివాజీ, తుకారాం గౌడ్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ పంచాయతీ భవనానికి భూమి పూజ





## సొసైటీల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పల్లెల్లో వెలుగులు

## టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రూ.26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20 లక్షలు, గ్రామంలో వెలుగులు నింపేందుకు హైమాక్స్ లైట్లు ఏర్పాటు కోసం రూ.6 లక్షలు కేటాయించారు. నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్, గొల్లపల్లి సహకార సొసైటీలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

**గ్రామాభివృద్ధే మా లక్ష్యం నిర్మల జగ్గారెడ్డి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. గ్రామాల్లో మౌలిక వసతులు, పంచాయతీ భవనాలు, విద్యుత్ లైట్లు, రహదారులు వంటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలులో ఉన్నాయి. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి వడ్లు మద్దతు ధర, సరైన తూకం అందిస్తాం. దళారుల వద్దకు వెళ్ళవద్దు," అని అన్నారు

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం**

రైతులకు కావలసిన సదుపాయాలు ప్రతి కొనుగోలు కేంద్రంలో కల్పిస్తామని ఆమె తెలిపారు. వ్యవసాయం, గ్రామాభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపడుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, వ్యవసాయ అధికారి గణేష్, సొసైటీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కొండాపూర్ సొసైటీ సీఈవో సిరాజ్. ఏ ఈ ఓ లు రవి. ప్రేమ్ రాజ్ మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సునీల్. అనిల్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, వినయ్, హాజీ గంగారం, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలోస్తే నేనున్నా.. చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**అనారోగ్యంతో, ప్రమాదాలతో బాధపడిన కుటుంబాలకు ఆర్థిక సాయం.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన అనారోగ్య, ప్రమాదాలు, మరణాల నేపథ్యంలో బాధిత కుటుంబాలను టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి, వారికి ధైర్యం చెప్పి, సానుభూతి వ్యక్తం చేశారు.

**అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటమ్మకు ఆర్థిక సాయం**

మండలంలోని గంగారం గ్రామానికి చెందిన వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇంటి వద్ద పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మరణించిన సుదర్శన్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఇటీవలే మరణించిన సుదర్శన్ కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సహాయం అందజేసి జర్నలిస్టు ప్రవీణ్‌కు పరామర్శించారు.సైదాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు ప్రవీణ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో చేయి విరగడంతో ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.విక్రమ్, వినోద్ కుటుంబాలకు ధైర్యం ఇచ్చారు.ఇటీవలే మరణించిన మంగళారం విక్రమ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ వినోద్ సతీమణి మరణంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఎవరికైనా అనారోగ్యం వచ్చినా, ప్రమాదం జరిగినా లేదా కుటుంబంలో మరణం సంభవించినా వారు ఒంటరిగా ఉన్నారని భావించవద్దు., ప్రభుత్వం వారి వెంటే ఉంటాం. అవసరమైన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తాం," అని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు."ప్రజల కష్టాల్లో, బాధల్లో సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తా అని ఆమె అన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, , స్థానిక నాయకులు, మీడియా మిత్రులు, పాల్గొన్నారు.

# నాగల్‌గిద్ద పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ



**నాగల్ గిద్ద నవంబర్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని వార్షిక తనిఖీలో భాగంగా ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాగల్ గిద్ద పోలీస్టేషన్ ను సందర్శించారు. ఆయన వివిధ రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, పిటిషన్ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. నిత్యం వచ్చే కేసుల వివరాలను ఎస్సై రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు.

## వర్సిటీలలో ఎన్నికలు నిర్వహించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్



**అందోలు, నవంబర్12, (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు రాజకీయ చైతన్యం కావాలని ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా చేసిన ప్రకటనకు అనుగుణంగా యూనివర్సిటీలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జెఎం లింగ్డో కమిటీ చెప్పిన విధంగా రాష్ట్రంలోని స్టేట్ యూనివర్సిటీలతో పాటు అన్ని విద్యాసంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో స్కూల్ పార్లమెంటు ఎన్నికలు జరుపుతోందని, అదే విధంగా ఇక్కడ కూడా స్కూళ్లకు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు.




# బాల్యవివాహాలను అరికట్టాలి

### డిడబ్ల్యూవో హేమా భార్గవి, ఎంపీడీవో మధులత

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని డీడబ్ల్యూవో హేమభార్గవి పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని రైతువేదికలో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమభార్గవి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు జరుగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలన్నారు. పిల్లల చేత పని చేయించడం నేరమని, బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని సూచించారు. “అనంతరం ఎంపీడీవో మధులత మాట్లాడుతూ.. గ్రామాలలో, తాండాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్ రెడ్డి, ఐసీడీఎస్ మండల సూపర్వైజర్లు సరళ, కవిత, లక్ష్మీనర్సమ్మ, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఐకేపీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం




### డి సి సి బి మంబోజిపల్లి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు





కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 12 : మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం ప్రజల అవసరాలకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నుండి వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు, చిన్న తరహా వ్యాపార రుణాలు, గ్రామీణ ప్రాంతాలలో గృహ రుణాలు, వాహన రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు మా బ్యాంకు ద్వారా అందించే రుణాలని డిసిసిబి మంబోజిపల్లి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు తెలిపారు. మంగళవారం కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో డిపాజిట్ల సేకరణ మా సోత్సవం కార్యక్రమం నిర్వహించారు.స్వర్ణ నిధి డిపాజిట్ 444 రోజుల ఫిక్సడ్ డిపాజిట్ పై అధిక వడ్డీ పొందవచ్చు అని ఆయన తెలిపారు. బంగారంపై అత్యధికంగా గ్రాముకి 7,400 రుణము అని తెలిపారు. లాకర్ సౌకర్యం కూడా ఉన్నది. మీ అన్ని ఆర్థిక అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని డిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి స్టాఫ్ అసిస్టెంట్ ఆస్మా, సొసైటీ చైర్మన్ చిన్నారావు ప్రభాకర్, మాజీ చైర్మన్ అచ్చన్న పల్లి నర్సింలు, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.